

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు : ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నట్లు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలోని డైకస్ రోడ్డులో గల క్యాంపు కార్యాలయంలో సర్వేపల్లి నియోజకవర్గానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు రూ. 10.25 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి అందజేశారు. మంత్రి మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద అనేక వ్యాధులను చేర్చి సమర్ధవంతంగా వైద్య సేవలు అందిస్తున్నామని, ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు కూడా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి బాధితులకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. వైద్యం కోసం పేదవారు ఎవ్వరూ ఇబ్బందులు పడకూడదని అటు ఆరోగ్యశ్రీ ద్వారా, ఇటు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. ఇటీవలే ఆరోగ్యశ్రీ పరిధిని కూడా 25 లక్షలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు.

చెక్కు అందజేస్తున్న మంత్రి కాకాణి

జనసేనలో కీచులాటలు..!

రెండు గ్రూపులుగా చీలికలు

జనసేన పరిస్థితి అసలే అంతంత మాత్రంగా ఉంది. ఇది చాలదన్నట్లు రెండు గ్రూపులుగా చీలిపోయి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర స్థాయి సీనియర్ నేతలు నాదేండ్ల మనోహర్, మరో నేత వేములపాటి అజయ్ గ్రూపులుగా జిల్లా నేతలు ఏర్పడ్డారు. జిల్లాలోని ఒకరో, ఇద్దరో ముఖ్యనేతలుండగా వారు రెండు గ్రూపులుగా మారి, ఎవరికి వారే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఆపార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కిషోర్ చరో గ్రూపుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. నెల్లూరు నగరం నుంచి మనుక్రాంత్‌రెడ్డి, ప్రచారం చేసుకుంటుండగా, తాజాగా డాన్స్ మాస్టర్ జానీ పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. జనసేనలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులుంటే టిడిపి పొత్తుతో ఈ పార్టీల పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి.

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

టిడిపి, జనసేన పొత్తుల విషయం అటుంచితే, జనసేన పరిస్థితి చివిత్రంగా మారుతోంది. నిన్నటి వరకు జనసేనలో కీలకంగా ఉండి, ఏడాది పాటు పవనన్న బాట పేరుతో ఇంటింటా తిరిగిన వినోద్‌రెడ్డి ఆపార్టీని వీడిన విషయం తెలిసిందే. వినోద్‌రెడ్డితోపాటు కొందరు నాయకులు, కార్యకర్తలు వైసిపిలో చేరారు. ప్రస్తుతం జిల్లా అధ్యక్షులుగా ఉన్న మనుక్రాంత్‌రెడ్డి, కిషోర్ రెండు గ్రూపులుగా మారినట్లు తెలుస్తోంది. ఎవరికి వారే ప్రచారం నిర్వహించుకుంటున్నారు. ఇందులో నాదేండ్ల మనోహర్ గ్రూపు నేతగా మనుక్రాంత్ వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాకు చెందిన జనసేన నేత అజయ్‌కుమార్ తమ గ్రూపు నేతలుగా కిషోర్‌ను ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. అంతంత మాత్రంగా ఉన్న జనసేనలో రెండు గ్రూపులుగా మారి, తామంటే, తామంటూ గుర్తింపునకు పాకులాడుతున్నారు. ఇదే సమయంలో రాష్ట్ర స్థాయిలో టిడిపి, జనసేన పొత్తులు కుదిరిన వేళ నెల్లూరు నగరం, రూరల్ ఎక్కడో ఒక చోట నుంచి టికెట్ ఆశిస్తున్నట్లు కనిపిస్తోంది. టిడిపి నెల్లూరు నగరం నుంచి మాజీ మంత్రి పి. నారాయణ, రూరల్ నుంచి ఎంఎల్ ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. దాదాపు అభ్యర్థులు వారే ఉంటారని తెలుస్తోంది. ఇలాంటి సమయంలో జనసేన నేతలు తామ ఉన్నామంటూ హడావుడి చేస్తున్నారు. కొద్ది రోజులుగా మనుక్రాంత్‌రెడ్డి నెల్లూరు నగరంలో కలయ తిరుగుతున్నారు.కొందరు యువకులను ఏర్పాటు చేసి, కరపత్రాలు ఇస్తూ ప్రచారం చేస్తున్నారు. జనసేనను ఆదరించాలని, మనుక్రాంత్‌రెడ్డిని దీవించాలని కోరు తున్నారు. తాజాగా నెల్లూరు నగరానికి చెందిన డ్యాన్స్ మాస్టర్ జానీ నెల్లూరు నగరంలో తిరుగుతున్నారు. అప్పుడప్పుడు వస్తూ వెళ్తున్నారు. ఆదివారం ఆర్‌టిసి వద్ద కళ్యాణ మండపంలో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో అజయ్‌కుమార్ గ్రూపు నేతలు మాత్రమే పాల్గొన్నారు. మనుక్రాంత్ గ్రూపు నేతలు దూరంగా ఉండిపోయారు. ఇప్పుడు ఎందుకు జానీ మాస్టర్ ప్రచారం చేస్తున్నారనే అనుమానాలు వస్తున్నాయి. 2009 ఎన్నికల్లో ప్రజా రాజ్యం తరపున ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి 90 ఓట్లతో గెలిచారు. నెల్లూరు నగరంలో జనసేనకు మంచి గుర్తింపు ఉందని, గతంలో ప్రజలు ఆదరించారని, అధినేత దృష్టికి తీసుకెళ్లి, నెల్లూరు జిల్లా నుంచి ఒక స్థానం కోరాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విధానం టిడిపి నేతలకు కునుకతీయనీయడం లేదు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఇప్పటికే పొత్తుల విషయంలో మాట్లాడుకుంటున్న వేళ ఏం జరుగుతుందోననే భయం అందరికీ ఉంది. ఈ పరిణామాలు జనసేన, టిడిపిలో ఏం జరుగుతుందో చూడాలి.

నెల్లూరులో జరిగిన కార్యక్రమంలో జానీ మాస్టర్‌ను పరిచయం చేస్తున్న అజయ్‌కుమార్

'కాకాణి'కి సిబిఐ క్లీన్ చిట్..!

ఏడాది కొనసాగిన దర్యాప్తు - చంద్రబాబు ఇప్పుడు మాట్లాడాలి : మంత్రి కాకాణి

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతనిధి

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ఎన్నికల వేల ఊరట లభించింది. నెల్లూరు కోర్టులో దొంగతనం జరిగిన ఫైల్ కేసులో ఆయన పాత్ర ఉందని ఆరోపణలు వచ్చాయి. జిల్లా చరిత్రలో కోర్టులోనే దొంగతనం జరగడంతో న్యాయ స్థానం సీరియస్‌గా తీసుకొంది. 2022 ఏప్రిల్ 13న కోర్టులో దొంగతనం జరిగింది. జిల్లా జడ్జి నివేదిక ఆధారంగా హైకోర్టు ఈ కేసును సుమోటుగా తీసుకుంది. 26 ఏప్రిల్ 2022లో సిబిఐ నోటీసులు జారీ చేసింది. మంత్రి కాకాణితోపాటు అనేక మందికి కోర్టు నోటీసులు జారీ చేసింది. తనపై సిబిఐ విచారణ జరపాలని మంత్రి కోరారు. దీనిపై సుమారు ఏడాది పాటు సిబిఐ అధికారులు విచారణ చేపట్టారు. మంత్రిపోటు, సోమిరెడ్డిని విచారణ జరిపారు. ఈ కేసులో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాత్ర లేదంటూ సిబిఐ పేర్కొంది. 88 మంది సాక్షులను విచారించినట్లు తెలిసింది. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చేసిన ఆరోపణలను కొట్టేపారేసింది. సయ్యద్ హయత్, షేక్‌ఖాజా రసూలులను దోషులుగా నిర్ధారించారు. పోలీసుల కేసు సమర్ధవంతంగా చేశారని పేర్కొన్నారు. ఎన్నికల వేల మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి సిబిఐ ఇచ్చిన క్లీన్ చీట్‌తో ఊరట లభించినట్లు అయింది.

చంద్రబాబు ఇప్పుడు మాట్లాడాలి : కాకాణి

టిడిపి నేత చంద్రబాబునాయుడు ఇప్పుడు కోర్టు కేసు విషయంలో మాట్లాడాలని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టు దొంగతనం కేసులో తనకు ఎలాంటి సంబంధంలేదని, కావాలనే చంద్రబాబు,లోకేష్, సోమిరెడ్డి ఆరోపణలు చేశారని, ఇప్పుడు అది నిజం కాదని తెలిందన్నారు. చంద్రబాబు నాయుడు నీతివంతుడైతే ఏ ఒక్కకేసులోనైనా సిబిఐ విచారణ కోరుతారని అని ఆయన ప్రశ్నించారు. టిడిపి జగన్‌కు బయపడి పొత్తులకు ఎగబడుతుందన్నారు. ధైర్యముంటే టిడిపి ఒంటరిగా పోటీ చేయాలని డిమాండ్ చేశారు.

మీడియాతో మాట్లాడుతోన్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నెల్లూరులోనే రాజకీయ జీవితం ముగిస్తా..!

వీడ్కోలు సభలో ఎంఎల్ఎ అనిల్‌కుమార్ యాదవ్

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

తనకు రాజకీయ భవిష్యత్ ఇచ్చిన నెల్లూరు నగరం నుంచి తాను తాత్కలికంగా పక్కకు వెళుతున్నానని, తన రాజకీయ జీవితం ఇక్కడే ముగిస్తానని నెల్లూరు ఎంఎల్ఎ అనిల్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని విజయమహల్ సెంటర్‌లోని రాజీవ్ భవన్ వద్ద భారీ అత్మీయ సమావేశం నిర్వహించారు. ఇది తన వీడ్కోలు సభగా చెప్పారు. అనిల్‌కుమార్ మాట్లాడుతూ నెల్లూరు నగరంలో 15 ఏళ్లు రాజకీయాల కోసం పనిచేశానని, ఇక్కడ ప్రజలు తనను ఆదరించారని, ఇప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో నర్సరావుపేట వెళ్తున్నానన్నారు. నెల్లూరు నగరం నుంచి ముస్లిములకు అవకాశం ఇచ్చారని భారీ మెజార్టీతో గెలిపుంచుకోవాలని కోరారు. తనను ఆదరించిన మాదిరే ఎండి ఖలీల్‌ను ఆదరించాలిన్నారు. ఎవరు వద్దన్నా, కాదన్నా ఖలీల్ గెలిచి తీరుతారని, ఎంఎల్ఎగా ప్రమాణ స్వీకారం చేస్తారని చెప్పారు. జిల్లా చరిత్రలో తొలిసారి ముస్లిమ్‌కు నెల్లూరు నగరం నుంచి టికెట్ ఇచ్చారని, ఎంఎల్ఎగా గెలపించాలన్నారు. తాను నాలుగేళ్లుగా గాలికి తిరిగానని, ఎంఎల్ఎ కావాలనే లక్ష్యంతోపనిచేసి, ఎంఎల్ఎ మంత్రి అయ్యానన్నారు. నర్సరావుపేట వెళ్లి అక్కడ విజయం సాధిస్తానని దీమా వ్యక్తం చేశారు. తాను పనిచేసిన క్రమంలో ఎవరినైనా బాధపెట్టి ఉంటే క్షిమించాలని కోరారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాడం ఖాయమన్నారు. దీనిని ఎవ్వరూ ఆపలేరని తెలిపారు. నెల్లూరు నగరంలో టిడిపి ఈజీగా గెలుస్తుందని ఆశపడుతున్నారని, అలాంటిది ఏమీ లేదన్నారు. తాను అభ్యర్థిగా పనిచేస్తానని చెప్పారు. నగరంలోని పలు ప్రాంతాల నుండి భారీగా జనసమీకరణ చేశారు.

ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతోన్న అనిల్‌కుమార్‌యాదవ్

ఆభరణాలు ప్రదర్శన

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ :మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ నెల్లూరు షోరూమ్‌లో బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన ఆదివారం జరిగింది. ఈ ప్రదర్శనకు ముఖ్య అతిథిగా అపోలో హాస్పిటల్ ఫిజిషియన్ డాక్టర్ అనిత హాజరై ప్రారంభించారు. ప్రత్యేక ఆకర్షణగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ వారి బ్రాండ్ల సమాహారం ఈ ప్రదర్శన నెల్లూరులో ఈనెల 12 వరకు ప్రదర్శిం చనున్నారు. నమ్మకమైన జ్యువెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ కి సంబంధించిన మూలమైన సంస్థ తమ వార్షిక ఆదాయంలో నుండి గణణీయమనైన సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు స్టార్ హెడ్ షాహిల్ తెలిపారు.పర్యావరణ పరిరక్షణలో తమ వంతు సాయం అందిస్తూ మలబార్ గోల్డ్ డైమండ్ ఆభరణాల విక్రయ వ్యాపారంలో ఒక ప్రత్యేక చాటిందని ఆయన తెలిపారు. ఇండియా ఆస్ట్రేలియా, కెనడా ,యూకె,సింగపూర్ తదితర దేశాల్లో 335 కు పైగా షోరూమ్‌లతో విరాజిల్లుతుందని ఆయన తెలిపారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : గుడ్లూరు మండలం మోచర్ల పంచాయతీలోని తెట్టు గ్రామానికి చెందిన 15 కుటుంబాల వారు ఆదివారం వైసిపికి గుడ్ బై చెప్పి టిడిపిలో చేరారు. తెట్టు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారందరికీ కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పంచాయతీ 10 వ వార్డు సభ్యుడు సయ్యద్ సుభాని, దర్గా మాజీ ప్రెసిడెంట్ షేక్ సుల్తాన్ బాషా, దర్గా మాజీ ప్రెసిడెంట్ మహబూబ్ బాషా, యనమల బాలకష్ణ, షేక్ సుల్తాన్, షేక్ రియాజ్, మస్తాన్ వలీ, షేక్ బాదుల్లా, కోటేశ్వరరావు, కన్నెగంటి రామమూర్తి, యాకసిరి శివ, పోట్లూరి మణి, చలంచర్ల ప్రభాకర్, పోట్లూరి శ్రీనివాసులు, చలంచర్ల గోపి కుటుంబాలు వారు పార్టీలో చేరారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నాలుగున్నరేళ్ళు ఒక్క అభివద్ధి పని కూడా చేయకుండా ఉతుత్తి కబుర్లు చెప్పి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దసాని శ్రీనివాసులు, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మద్దసాని కష్ణ ఉన్నారు.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఇంటూరి

కేన్సర్ నివారణకు 'మెడికవర్' కృషి

ప్రజాశక్తి -నెల్లూరు :ప్రపంచంలోని అతి పెద్ద సవాళ్లలో క్యాన్సర్ వ్యాధి ఒకటిగా నిలుస్తుందని, దాని నివారణకు మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ అంకితభావంతో కషి చేస్తుందని మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బింధు భార్గవ రెడ్డి అన్నారు. ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా ఆదివారం నగరంలోని ఎంజిబి మాల్ లో వినూత్న పద్ధతిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బింధు భార్గవ రెడ్డి, మెడికవర్ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు.కేన్సర్ నివారణలో భాగంగా తన సొంత జిల్లా లో క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌ను స్థాపించి, కేన్సర్‌పై పోరులో తమను బాగస్వా మ్యులను చేసి ప్రోత్సహిస్తున్న మెడికవర్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఛైర్మెన్ డాక్టర్ అనీల్ కష్ణారెడ్డికి, హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హరికష్ణ, చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మహేష్ డెండ్యూలర్, రీజనల్ డైరెక్టర్ పద్మజ, వైస్ - ప్రెసిడెంట్ మహేష్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ వైద్యులు డాక్టర్ జి. రంగరామన్, డాక్టర్ ఎస్. అవినాష్, డాక్టర్ ఎన్. శ్రీవిద్య, డాక్టర్ కె. శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ ఆర్. ప్రియ, డాక్టర్ జి. నవీన్ రెడ్డి, డాక్టర్ నవనీత్ రెడ్డి ఉన్నారు.

ప్రజా ఉద్యమాలకు విరాళాలు ఇవ్వండి : సిపిఎం

ప్రజాశక్తి -నెల్లూరు : నెల్లూరు రూరల్ నియోజకవర్గ స్థాయి సిపిఎం విస్తృత జనరల్ బాడీ సమావేశం రూరల్లోని మన్సూర్ భవన్లో కిన్నెర కుమార్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం సిపిఎం పోరాడుతుందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని, నిత్యావసర ధరలు తగ్గించాలని, నిరుద్యోగ సమస్య పరి ష్కరించాలని, ప్రభుత్వ సంస్థల ప్రయివేటుపరం చేయొద్దని, కార్పొరేట్ శక్తులకు, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా సిపిఎం నికరంగా ప్రజల పక్షాన ఉండి పోరాడుతుందన్నారు. ఈ క్రమంలో ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజలందరూ ఆర్థికంగా సహకరించి సహాయ, సహకారాలు అందించాలన్నారు. తమ కార్యకర్తలు ఇంటింటికి వచ్చినప్పుడు విరాళాలుఅందించాలని కోరారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కిష్టయ్య మాట్లాడుతూ అందరికి విద్య, వైద్యం, ఉపాధి ,రక్షణ కల్పించాలని సిపిఎం నిరంతరం పోరాడు తుందన్నారు. నెల్లూరు రూరల్‌లో సిపిఎం కార్యకర్తలు దళాలుగా ఏర్పడి ఇంటింటా తిరుగు తారన్నారు. విరాళాలు ఇచ్చి ఆదరించాలన్నారు. సిపిఎం రూరల్ సెక్రటేరియట్ సభ్యులు కుమార్, కొండా ప్రసాద్ ,ఎండి అజీజ్ ,రూరల్ కమిటీ సభ్యులు వీర్ల శ్రీనివాసులు, ఎం సుధాకర్ ఎస్కే శంషాద్, రఫీ అహ్మద్, నందిపాటి మాలకొండయ్య పాల్గొని మాట్లా డారు, శాఖా కార్యదర్శులు, ,ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు

శేషమ్మ హత్య కేసులో వీడని మిష్టరీ

◆పోలీసులకు సవాల్‌గా మారిన వైనం

◆నేల రోజులు దాటినా పురోగతి లేదు..

ప్రజాశక్తి-కందుకూరు :మండలంలోని చుట్టుగుంటలో మందలపు శేషమ్మ (72) హత్యకు గురై నెలరోజులైనా హంతకులను పోలీసులు పట్టుకోలేకపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి. శేషమ్మ హత్య కేసును పోలీసులు ఛేదించడంలో విఫలమయ్యాని ప్రచారం జరుగుతోంది. జనవరి 1న చుట్టుగుంటలో మందలపు శేషమ్మను గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో అత్యంత దారుణంగా పొడిచి హత్య చేశారు. శేషమ్మ కుమార్తె హైదరాబాదులో, కుమారుడు కెనడాలో ఉంటారు. శేషమ్మ ఆ గ్రామంలో ఒంటరిగా తన ఇంట్లో ఉంటోంది. ఒంటరిగా శేషమ్మ ఉంటున్న విషయాన్ని గమనించిన వ్యక్తులు జనవరి 1వ తేదీన రాత్రి ఆమె ఇంట్లో ఉన్న సమయంలో కత్తితో దాడి చేశారు. హంతకులు ఆమె గొంతులో పొడిచిన కత్తిని అలాగే వదిలేశారు. ఎవరు గుర్తుపట్టకుండా ఇంట్లో శేషమ్మ మతదేహాన్ని పెట్టి బయట ఇంటికి తాళం వేసి వెళ్లారు. ఇంటి నుంచి వాసన రావడంతో ఇరుగుపొరుగువారు తలుపులు పగలగొట్టి చూడగా రక్తపు మడుగులో శేషమ్మ పడి ఉండడాన్ని గుర్తించారు. శేషము ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు హంతకులు ఏమి తీసుకుపోలేదు. డబ్బులు తీసుకెళ్లి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. శేషమ్మ దాదాపు రూ. 40 లక్షల వరకూ వడ్డీలకు మారుస్తుంటుందనే ప్రచారం ఉంది. శేషమ్మ ఇంట్లోకి హంతకులు వెళ్లిన సమయంలో ఆమె వారితో పెనుగులాడినట్లు ఆనవాళ్లున్నాయి. హత్య చేసిన వ్యక్తులు కిటికీలు తీసి ఎవరైనా అటు వైపు వస్తున్నారా అని చూస్తున్నట్లు రక్తముతో ఉన్న చేతి ముద్రలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రక్తంతో ఉన్న చేతి ముద్రలు బీరువాపై ఉన్నాయి. శేషమ్మ హత్యకు ఉపయోగించిన కత్తిపై హంతకుల వేలిముద్రలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసిన కందుకూరు పోలీసులు వారం రోజులు పాటు సీరియస్ గానే విచారణ జరిపారు. అనుమానితులను తీసుకొచ్చి వివిధ కోణాల్లో దర్యాప్తు చేశారు. వారి నుంచి ఎలాంటి సమాచారం లేకపోవడంతో వదిలేశారు. హత్య ఎలా జరిగింది? ఎందుకు చేశారు? దీనిపై ఎలాంటి ఆధారం కూడా నేరానికి సంబంధించి ఇతవరకు దొరకలేదు. పోలీసులు కేసును సీరియస్ గా తీసుకొని చేదించాలని కుటుంబ సభ్యులు, బంధువులు కోరుతున్నారు.

రక్తపుమడుగులో శేషమ్మ (ఫైల్)

'ఇంటూరి' ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి -కందుకూరు : జగన్మోహన్‌రెడ్డి ఎంతమంది ఎంఎల్ఎలను, ఎన్ని చోట్లకి మార్చి పంపినా ఉపయోగం లేదని, రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీల కూటమి ఘన విజయం సాధించటం ఖాయమని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందు కూరు పట్టణంలోని 21వ వార్డు కాళిదాసు వారి వీది, పడమర మంగలిపాలెం ప్రాంతాల్లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. నాగేశ్వరరావుతో పాటు పార్టీ నేతలు ఇంటింటికి తిరుగుతూ మినీ మేనిఫెస్టోఫం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల పాలనలో స్థానిక ఎంఎల్ఎ 'మీకు ఎప్పుడైనా కనిపించారా, మీ ప్రాంతాలకు వచ్చారా అని స్థానికులను అడిగారు. ఎన్నికలకు ముందు ఆయన ఇంటింటికి ఓట్ల కోసం తిరిగారని, తర్వాత ఎప్పుడూ కనిపించలేదని స్థానికులు సమాధానం ఇచ్చారు. కరెంటు చార్జీలు విపరీతంగా పెంచేసి, అధికంగా వచ్చిన బిల్లులు సాకుగా చూపి ప్రభుత్వ పథకాలు నిలిపివేస్తున్నారని పలువురు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగేశ్వరరావు స్పందిస్తూ మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో ఎంఎల్ఎ మహిధర్ రెడ్డి, ఆయన అనుచరులు చేస్తున్న అక్రమాలు కొన్ని మాత్రమే పైకి కనిపిస్తున్నాయని, ప్రజలకు తెలియకుండా అనేక దారుణాలు జరుగుతున్నాయన్నారు. అరకొరగా మున్సిపాలిటీలో జరుగుతున్న పనులు కూడా క్వాలిటీ లేకుండా చేసి, పనులు పూర్తికాకుండానే బిల్లులు చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షుడు పాకాల మల్లికార్జున, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, వార్డు నాయకులు దాసరి సుబ్బరాయుడు, చల్లా మురళీకష్ణ, నాదెళ్ల మధుబాబు, మహేష్ శెట్టి, గుమ్మ శివ, సంగ వంశీ, శ్రీకాంత్, నటరాజ్, జయరాం, మణికంఠ, నీలిశెట్టి సురేష్, పతకమూరి వరప్రసాద్, చిలకపాటి తుఫాన్ బాబు, వంశీ, పసుపులేటి మహేష్ ఉన్నారు.

ఖలీల్‌కు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమితులైన డిప్యూటీ మేయర్ మొహమ్మద్ ఖలీల్ అహమ్మద్‌కు కందుకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు షేక్,రఫీ శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి పట్టణ అధ్యక్షులు రఫీ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో మైనారిటీలు కార్పొరేటర్లకే పరిమితం కాకుండా సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో మైనారిటీ సోదరులు డిప్యూటీ మేయర్ పదవి పొందారన్నారు. నెల్లూరు చరిత్రలో వైసిపి తరపున మైనారిటీ సోదరులు ఖలీల్‌కు నేడు నెల్లూరు నగర నియోజక వర్గ ఇన్‌ఛార్జిగా నియమించడం శుభపరిణామన్నారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలుపుతున్నట్లు తెలిపారు. సోషల్ మీడియా కో-కన్వీనర్ అయుబ్ ఖాన్ పఠాన్, షేక్.సలామ్, షేక్.సుల్తాన్, చుండి ఈశ్వరరావు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, అప్రమత్తంగా ప్రయాణిస్తేనే సురక్షితంగా గమ్యం చేరుకుంటామని ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా నగరంలో జిల్లా రవాణా శాఖ, కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీ ఆర్‌టిసి బస్టాండ్ ప్రాంతం నుంచి ఏసి సుబ్బారెడ్డి స్టేడియం వరకు నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీలో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్లకార్డులను చేతపట్టుకొని నినాదాలు చేస్తూ ప్రజల్లో రోడ్డు భద్రత నిబంధనల పట్ల అవగాహన కల్పించారు. ఈ ర్యాలీని ప్రారంభించిన ఎస్‌పి డాక్టరు కె. తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు చిన్నపాటి నిర్లక్ష్యం కూడా కుటుంబాలను రోడ్డున పడేస్తుందని, ఈ విషయాన్ని గుర్తుంచుకొని ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యం చేరుకోవాలని ఆయన సూచించారు. తొలుత జిల్లా రవాణా శాఖ అధికారి చందర్ రోడ్డు ప్రమాదాలు- నివారణ చర్యలపై విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి శేషయ్య, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, కిమ్స్ వైద్యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో రామకోటయ్య చెరగని ముద్ర : సిపిఎం

ప్రజాశక్తి-కందుకూరు : పేద ప్రజల హృదయాల్లో సిపిఎం సీనియర్ నే ఓ రామకోటయ్య చెరగని ముద్ర వేశారని సిపిఎం రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య పేర్కొన్నారు. సిపిఎం సీనియర్ నాయకుడు కీర్తిశేషులు ఓ రామకోటయ్య వర్ధంతి సభ స్థానిక సిపిఎం ఆఫీసులో డి రామ్మూర్తి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సభలో జాలా అంజయ్య పాల్గొని మాట్లాడారు. ఓ రామకోటయ్య కందుకూరులో సిపిఎం నిర్మాణంలో ముఖ్యపాత్ర వహించా రన్నారు. పట్టణంలో ప్రతి ఒక్కరికి సుపరిచితుడు అన్నారు. వివాదం లేని వ్యక్తి, వ్యక్తిగతంగానూ పార్టీగానూ క్రమశిక్షణ గల నాయకుడన్నారు. ఆయన ఆచరించిన సిద్ధాంతాన్ని పాటించి ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఓ రామకోటయ్యకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. డి రామ్మూర్తి మాట్లాడుతూ రామ కోటయ్య, డాక్టర్ మువ్వా కొండయ్య, నంది శరభయ్య కమిటీగా ఏర్పడి సిపిఎం ఆఫీస్ నిర్మించడంలో రామకోటయ్య కీలక పాత్ర పోషించారన్నారు. రిటైర్డు బ్యాంక్ ఉద్యోగి పాలేటి కోటేశ్వరావు మాట్లాడుతూ రామకోటయ్య స్వచ్ఛమైన కమ్యూనిస్టు అన్నారు. సిపిఎం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నాదెండ్ల కోటేశ్వరావు, ఎఎస్ రావు ,ఎస్.కె మల్లిక ,ఎం పద్మ, ఎం ప్రసాద్, టి వెంకట్రావు, ఎస్కే అస్మా, గుడ్లూరు ఉలవపాడు సిపిఎం మండల కన్వీనర్లు జి వెంకటేశ్వర్లు ,జీవీబీ కుమార్, సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య , డాక్టర్ మువ్వా కొండయ్య రామకోటయ్యకి నివాళులు అర్పించారు. ప్రజాసంఘాల నాయకులు ఓ సాంబశివరావు , పి జె విలియం ఉన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య

సర్వర్ రాక లబ్ధిదారుల అవస్థలు

ప్రజాశక్తి-ఉదయగిరి

సర్వర్ లేక లబ్ధిదారుల ఇక్కట్లు

స్థానిక రిజిస్ట్రార్ కార్యాలయంలో సర్వర్ పనిచేయక జగనన్న లేఅవుట్‌లోని ఇళ్ల లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. ఆదివారం స్థానిక సబ్ రిజిష్టర్ కార్యాలయంలో జగనన్న లేఅవుట్‌లో పేదలందరికీ ఇళ్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియ సర్వర్ పనిచేయక లబ్ధిదారులు ఇక్కట్లు గురయ్యారు. ఉదయగిరి మండల పరిధిలోని 12 సచివాలయాలతోపాటు ఉదయగిరిలోని సబ్‌రిజిష్టర్ కార్యాలయంలో కూడా పేదలందరికీ ఇల్లు లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతూ ఉండగా అయితే సర్వర్ పని చేయకపోవడంతో ఆయా సచివాలయ పరిధి నుండి వచ్చిన లబ్ధిదారులు పడిగాపులు కాయాల్సి వచ్చింది. మండల కేంద్రమైన స్థానిక సబ్ రిజిష్టర్ కార్యాలయంలోని సర్వర్ ఇలా మొరాయిస్తుండడంతో 12 సచివాలయాల్లోని గ్రామాలలో సోమవారం నుండి ఎలా నమోదు చేసుకోవాలో లబ్ధిదారులో అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ రోజువారీ కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

క్రీడాకారుడిని సత్కరిస్తున్న కావ్యక్రిష్ణారెడ్డి

క్రీడాకారుడికి కావ్య క్రిష్ణారెడ్డి సత్కారం

ప్రజాశక్తి-కావలి : ఫిబ్రవరి 2వ తేదీ ఢిల్లీలో జరిగిన "రెండవ ఐజిఎఫ్ నేషనల్ గేమ్స్"లో ఎయిర్ రైఫిల్ 10మీటర్ల విభాగంలో కావలి పట్టణం జెండా చెట్టు సెంటర్‌కు చెందిన షేక్ హుస్సేన్ మొదటి స్థానంలో నిలిచి కావలి పట్టణానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం కావలి పట్టణంలోని కావ్య క్రిష్ణారెడ్డి కార్యాలయానికి విచ్చేసిన హుస్సేన్‌ను కావలి టిడిపి నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి పట్టణానికి చెందిన హుస్సేన్ ఎలాంటి కోచ్ లేకుండా తన స్వయం కృషితో ఎదిగి జాతీయ పోటీలలో మెడల్ సాధించడం కావలికి గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి మెడల్స్ మరిన్ని సాధించి కావలి పట్టణానికి పేరు తీసుకురావాలన్నారు.

ఎన్నికల వేళ అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-ఉదయగిరి :

మాట్లాడుతున్న ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి

ఉదయగిరి మండలంలోని గ్రామాల ప్రజలు జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మండలంలోని జి.చెరువు పల్లె గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు రాజకీయ కక్షలకు దూరంగా ఉంటూ స్నేహభావంతో మెలగాలన్నారు. గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. అనుమానాస్పందనంగా ఎవరైనా గ్రామాలలో పర్యటిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

విజయకేతనం చూపుతున్న డాక్టర్లు

కేన్సర్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కావలి : ప్రపంచ కేన్సర్ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కావలి, ఉమెన్ డాక్టర్స్ వింగ్, పింక్ హెల్త్ మిషన్ – (ఐ.ఎం.ఎ.) కావలి ఆధ్వర్యంలో ప్రభుత్వ బిసి కళాశాల బాలికల వసతి గృహం, కావలిలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐ.ఎం.ఎ. అధ్యక్షులు డాక్టర్ కె.సుబ్బారావు అధ్యక్షత చేపట్టారు. డాక్టర్ బెజవాడ రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై, కేన్సర్ నివారణ గురించి ముఖ్యమైన జాగ్రత్తలు, సూచనలు తెలియజేశారు. విద్యార్థినులకు డాక్టర్ ఉష, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ పద్మజ, డాక్టర్ రాధ్య, డాక్టర్ రమ్య కేన్సర్ గురించి అవగాహన కల్పించారు. సెక్రటరీ డాక్టర్ గోపి, కోశాధికారి డాక్టర్.శివప్రసాద్, డాక్టర్ లక్ష్మీ, డాక్టర్ వెంకటేష్, డా.రేవంత్, డాక్టర్ భారతి, విద్యార్థినులకు ఆరోగ్యం పై తగు జాగ్రత్తలు తెలియజేశారు.

దాత సహకారం ప్రశంసనీయం

ప్రజాశక్తి-కొడవలూరు :

గ్రంథాలయ అభివృద్ధికి దాత అందించిన సహకారం ప్రశంసనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.కుమార్‌రాజా కొనియాడారు. మండలంలోని యల్లాయపాలెం శాఖ గ్రంథాలయంలో పుస్తకాల భద్రపరుచుకునేందుకు రిటైర్డు డిప్యూటీ తాహశీల్దారు కోటి నీలకంఠ రెడ్డి రూ.25వేల విలువైన రెండు బీరువాలు ఆదివారం వితరణగా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన కుమార్‌రాజా మాట్లాడుతూ విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలు ఎంతగానో దోహద పడతాయన్నారు. అనంతరం లైబ్రరీ జె సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దాతకు ఘన సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు భాష సమితి అధ్యక్షుడు చల్లంచర్ల భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి కేతిరెడ్డి వెంకటరామారెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు ఏకొల్లు యుగంధర్ రెడ్డి, రిటైర్ టీచర్ కల్లు ప్రభాకర్ రెడ్డి, కోటి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి రాఘవరెడ్డి, పెంచలరెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, మన్నవరపు సుధాకర్, ఉప్పల శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :

ఆత్మకూరు పట్టణంలోని కార్యాలయ ప్రాంగణంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల గురించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా స్పోర్టింగ్ సెక్రటరీ షేక్ రియాజ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవ సహాయంలను సన్మానించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని మార్కెట్ కమిటీలలో సమస్య గురించి సమావేశం నిర్వహించి చర్చించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు సుబ్బారావు, జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా కోశాధికారి మాల్యాద్రి, గౌరవ సలహాదారులు మస్తానయ్య పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని రామన్నపాలెంలో సర్పంచ్ కాకి ధనమ్మ ఆధ్వర్యంలో దోమల నివారణకు చర్యలు చేపట్టారు. గ్రామంలోని డ్రైనేజీ కాలువల పూడికను తీసి ఉండడం రోడ్ల వెంబడి చెత్త చెదారాలు పేరుకుపోయి ఉండడం వల్ల దోమలు బెడద ఎక్కువగా ఉంటోందని భావించిన సర్పంచ్ ఆదివారం రోడ్ల వెంబడి చెత్తాచెదారాలను తొలగించుకుంటూ డ్రైనేజీ కాలువలలో పూడిక తీయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి.సురేష్, వైసిపి నాయకులు కాకి శ్రీనివాసులు పాల్గొన్నారు.

క్రిస్టియానో రొనాల్డో జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :

ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ ప్లేయర్ క్రిస్టియానో రొనాల్డ్ జన్మదిన వేడుకలను ముందస్తుగా ఆత్మకూరు పట్టణంలోని గవర్నమెంట్ హైస్కూల్ ప్రాంగణంలో ఫుట్‌బాల్ క్లబ్ నిర్వాహకులు కనిష్క, చక్రవర్తి, పుట్ క్లబ్ ప్రెసిడెంట్ హిమజా చక్రవర్తి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. క్రిస్టియన్ రొనాల్డ్ గురించి క్రీడాకారులకు వివరించారు. కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు

- విదేశీ వ్యవహారాల శాఖ అధికారి బి.శ్రీనివాసులు రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పదవ తరగతి చదువుతున్న సంక్షేమ హాస్టల్ విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టం గుర్తెరిగి ఇష్టంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ డిప్యూటీ కార్యదర్శి బుడికి శ్రీనివాసులు రెడ్డి (ఐఎఫ్ఎస్) అన్నారు. ఆదివారం ఆత్మకూరు డివిజన్ పరిధిలోని బిసి సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా బిసి సంక్షేమ హాస్టళ్ల శాఖ అధికారి వై వెంకటయ్య, ఆత్మకూరు ఎఎస్‌డబ్ల్యూఒ ఎం.శ్రీదేవిల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కంటి చూపు పూర్తిస్థాయిలో లేని తాను నెల్లూరు – వైఎస్ఆర్ జిల్లాల సరిహద్దు గ్రామానికి చెందిన

మాట్లాడుతున్న బి.శ్రీనివాసులురెడ్డి

వాడినని, తాను పుట్టింది కడప జిల్లాలోనైనా చదువంతా నెల్లూరు జిల్లాలో సాగిందన్నారు. పదవ తరగతి పరీక్షలు ఆత్మకూరు ఉన్నత పాఠశాలలో రాసినట్లు తెలిపారు. అప్పట్లో కొందరు చెప్పిన మంచి మాటలు విని క్రమశిక్షణతో తనవిద్యను పూర్తి చేసినట్లు తెలిపారు. తాను పాఠశాలలకు వెళ్లాలన్నా, పరీక్షలు రాయాలన్నా ఇద్దరు సహాయంతో వెళ్లాల్సిన పరిస్థితి అని తెలిపారు. ఐఎఎస్‌కు శిక్షణ పొందిన ఐఎఫ్ఎస్ ప్రస్తుతం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ డిప్యూటీ కార్యదర్శిగా పనిచేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు గతం గురించి ఆలోచన వదిలేయాలని, ఉజ్వల భవిష్యత్తు కోసం ఏర్పరచుకొని మనం ఎంచుకున్న లక్ష్యానికి సహకరించాలని సూచించారు. లాల్ బహదూర్ శాస్త్రి గురించి పలు ఉదాహరణలు విద్యార్థులకు తెలియజేశారు. పదవ తరగతి మెట్టు అని, సక్రమమైన మార్గాన్ని ఎంచుకొని పయనించాలని, పాఠశాలలకు తమ గ్రామాలకు, పాఠశాలలకు మంచిపేరు తీసుకొచ్చేలా ఫలితాలు సాధించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ వెంకట రమణారెడ్డి, బిఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు నాయుడు, ఉపాధ్యాయులు ఉస్మాన్ ఫునీ, చక్రపాణి, వెంకటేశ్వర్లు, మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి వెంకటలక్ష్మమ్మ

అత్యవసర సమావేశంలా సర్వసభ్య సమావేశం

– హాజరుకాని అధికారులు, ప్రజాప్రతినిధులపై ఎంపిడిఒ ఆగ్రహం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఎంపిపి గవరకట్ల వెంకటలక్ష్మమ్మ అధ్యక్షతన ఆదివారం జరిగిన మండల సాధారణ సర్వసభ్య సమావేశం, అత్యవసర సమావేశాన్ని తలపించింది. ఆదివారం అయినప్పటికీ ఎంపిడిఒ మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించడంపై మండలంలో సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఈ సర్వసభ్య సమావేశానికి నలుగురు ఎంపిటిసిలు, ఒక సర్పంచ్ మాత్రమే హాజరు కావడం విశేషం. హుటాహుటిన సర్వసభ్య సమావేశం నిర్వహించడంలో ఆంతర్యమేమిటోనంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ఈ విధమైన సర్వసభ్య సమావేశాన్ని ఆకస్మికంగా నిర్వహించడంపై విమర్శలు వస్తున్నాయి. అసలు ఇది సాధారణ సర్వసభ్య సమావేశమా.. లేక అత్యవసర సమావేశమా.. అనేది తమకే అర్థం కావడం లేదని ప్రజాప్రతినిధులే వాపోతున్నారు. మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారం చేసేదిగా మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తారు. ఎంపిటిసిలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు సర్వసభ్య సమావేశంలో పాల్గొంటారు. వారందరూ సమావేశంలో పాల్గొనాలంటే ముందస్తుగా వారికి సమాచారం అందివ్వాల్సి ఉంటుంది. కానీ అదేమీ లేకుండా ఉన్నఫలంగా సమావేశం ఏర్పాటు చేసి సమావేశానికి ఎవరూ హాజరు కాలేదని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఎంపిడిఒ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని మండలంలోని ప్రజాప్రతినిధులు అంటున్నారు. 18 శాఖలకు సంబంధించి అధికారులు హాజరు కావాల్సి ఉండగా కేవలం 9మంది అధికారులు మాత్రమే పాల్గొని మ.మ. అనిపించారు. అలాగే ప్రజలకు సేవలు అందించాల్సిన పాలకులు కూడా హాజరు కాకపోవడం సమావేశంపై ఎంతటి శ్రద్ధ ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఈ సందర్భంగా విధులలో బాధ్యతగా పని చేసిన సిహెచ్ఒ రాజశేఖర్ రాజును సొసైటీ చైర్మన్ గుంటుపల్లి రామాంజనేయులు ఎంపిపి గౌదకట్ల వెంకట లక్ష్మమ్మ సన్మానించారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ చేవూరు శ్రీదేవి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు కావ్యక్రిష్ణారెడ్డి

గ్రామీణ వైద్యుల సేవలు అమోఘం

ప్రజాశక్తి-కావలి

గత 62 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో పేద, మధ్య తరగతి ప్రజలకు రాత్రనక, పగలనక పిఎంపి, ఆర్ఎంపి, గ్రామీణ వైద్యులు అందిస్తున్న ప్రాథమిక వైద్య సేవలు అమోఘం అని కావలి టిడిపి నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. "గ్రామీణ వైద్యుల సమైక్యతా శంఖారావం", "వరల్డ్ క్యాన్సర్ డే" సందర్భంగా అవగాహన ర్యాలీ, మహా సభ విజయవాడలో ఆదివారం జరుగుతున్న సందర్భంగా వారు కావ్య క్రిష్ణారెడ్డిని కలిశారు. కావలి డివిజన్ పిఎంపి అధ్యక్షులు పివి రమణయ్య ఆధ్వర్యంలో తమ హక్కుల సాధన కోసం వెళ్తున్న పిఎంపిలను క్రిష్ణారెడ్డి అభినందించారు. అందరికీ అల్పాహారం ఏర్పాటు చేసిన క్రిష్ణారెడ్డి బస్సు వరకు వెళ్లి వారికి వీడ్కోలు పలికారు. పిఎంపి కావలి డివిజన్ అధ్యక్షులు పివి రమణయ్య, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, సిహెచ్ శేషయ్య, ఎన్. ప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

కోడికత్తి కేసులో గవర్నర్ జోక్యం అవసరం

ప్రజాశక్తి-బిట్రగుంట

కోడికత్తి శ్రీను కేసు విషయమై గవర్నర్ జోక్యం చేసుకొని, బాధితుడికి న్యాయం చేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. బోగోలు బిట్రగుంటలోని అంబేద్కర్ విగ్రహానికి కోడికత్తి శ్రీనును వెంటనే విడుదల చేయాలని వినతిపత్రం అందచేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ కోడికత్తి శ్రీనును విశాఖపట్టణం విమానాశ్రయంలో జగన్‌మోహన్‌రెడ్డిపై దాడిచేశారని, 6సంవత్సరాల నుంచి జైలులో ఉన్నారని, బెయిల్ ఇవ్వకుండా అక్రమంగా జైలులో పెట్టించారన్నారు. కోడికత్తి డ్రామా బయట పడుతుందని, జైలులో నుండి బయటకు రానివ్వకుండా ఉంచారని ఆరోపించారు. ఒక దళితుడు విషయంలో ముఖ్యమంత్రి ప్రధాన సాక్షి అని, అక్రమంగా 1600మందిని పైగా వివిధ కేసుల్లో జైలులో పెట్టించారని తెలిపారు. దళితులకు జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో రక్షణ లేకుండా పోయిందని, దళితులు, గిరిజనులపై హత్యలు, అత్యాచారాలు జరగడమే కాకుండా ఇలాంటి డ్రామాలలో దళితులను వాడుకొని కేసుల్లో ఇరికిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు గవర్నర్

ధర్నా నిర్వహిస్తున్న దళిత, గిరిజన నాయకులు

ప్రత్యక్షంగా జోక్యం కల్పించుకొని కోడికత్తి శ్రీనును బెయిల్‌పై విడుదల చేయాలని, వారికుటుంబానికి రక్షణ కల్పించాలని, జైలులో కూడా కోడికత్తి శ్రీనుపై హత్యాయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. నా ఎస్‌సిలు, నా ఎస్‌టిలు, నా బిసిలు అంటున్న జగన్‌మోహన్‌రెడ్డి కోడికత్తి శ్రీను దళితుడు కాదా అని ప్రశ్నించారు. ప్రథమ సాక్షి జగన్‌మోహన్‌రెడ్డి కావడంతో కోర్టుకు హాజరై వాగ్మూలం ఇవ్వాలని కోరారు. దానికి గవర్నర్ జోక్యం చేసుకొని కోడికత్తి శ్రీనును విడుదల చేయాలని తెలిపారు. లేనిపక్షంలో రాష్ట్రమంతా ఉద్యమిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో సాదు ప్రసాద్, ఆత్మకూరు తేజ, పర్రి రవి కుమార్, బత్తిన ఆనందం, చౌటూరి లక్ష్మయ్య, రత్న కుమార్, దళిత, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

రెండ్రోజులు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-సీతారామపురం

ఉదయగిరి నుండి సీతారామపురం వరకు నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా సీతారామపురంలోని 33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌లో సోమవారం, మంగళవారం రెండు రోజులలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎఇ శ్రీహరి ఆదివారం ప్రకటన తెలిపారు. మండలంలోని విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

జెవివి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వైద్యం చేస్తున్న డాక్టర్ ఎంవి రమణయ్య

ఆత్మకూరు పట్టణంలోని శ్రీ షిరిడి సాయిరాం డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జన విజ్ఞాన వేదిక ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జెట్టి శేషారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ నెల్లూరు వారి సహకారంతో ఆదివారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో 108 మంది వ్యాధిగ్రస్తులను డాక్టర్ ఎం.వి. రమణయ్య పరీక్షించి రోగులకు రెండు నెలలకు సరిపడా మందులను ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంవి రమణయ్య మాట్లాడుతూ అతి తక్కువ ఖర్చుతో రెండు నెలలకోసారి నియోజకవర్గ ప్రజలకు వైద్యం అందించే కార్యక్రమం ఆత్మకూరులో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని పేద మధ్యతరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జెవివి అధ్యక్షుడు మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ, జిల్లా బాధ్యులు హరికృష్ణ, లక్కు కష్ణప్రసాద్, సాదిక్ హుస్సేన్, నజీర్ భాషా, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ సంధాని, ఏటూరి ఆనంద్, ఎటూరి ఆనంత్, యువకుమార్ పాల్గొన్నారు.

రంగా విగ్రహ నిర్మాణానికి 'అలహరి' విరాళం

ప్రజాశక్తి-కావలి : కావలిలో వంగవీటి మోహన్‌రంగా విగ్రహ కమిటీ సభ్యులకు జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఒక లక్ష, 1116 రూపాయలు భారీ విరాళం అందజేశారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజా నాయకుడు వంగవీటి మోహన్ రంగా కాంస్య విగ్రహ నిర్మాణ పనులు పట్టణంలో శరవేగంగా జరుగుతుండడంతో దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందిస్తున్నారు. విగ్రహ కమిటీ సభ్యులు నిర్విరామంగా కష్టపడుతూ దాతల వద్దకు విరాళాల బాట పట్టడంతో ప్రతిరంగా అభిమాని ఆ కమిటీ సభ్యులను భుజం తట్టి, ప్రోత్సహిస్తూ బాసటగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో శనివారం రాత్రి కావలి నియోజకవర్గం జనసేన పార్టీ కన్వీనర్ అలహరి సుధాకర్ "విరాళం" అందించి రంగాపై తనకున్న అభిమానాన్ని చాటి చెప్పారు. అదేవిధంగా రంగా అభిమానులైన మనసున్న దాతలకు తనవంతుగా తెలియజేసి కమిటీ సభ్యులకు అలహరి సుధాకర్ అండగా నిలిచారు. కమిటీ సభ్యులు సుధాకర్‌కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.

నాసిరకం సిమెంటుతో రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం :

బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నానని ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చెబుతుంటే అంబేద్కర్ విగ్రహం నుంచి హైస్కూల్ వరకు నాసిరకం కంకర్ సిమెంటుతో సిసి రోడ్లు వేస్తున్నారు. ఇది చూసిన నగర ప్రజలు ఇదే అభివృద్ధి అంటే అని ఎద్దేవా చేస్తున్నారు. ఒక పక్క ఎంఎల్ఎ అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నానంటే ఒకపక్క కాంట్రాక్టర్లు నాసిరకంగా సిసి రోడ్లు వేసి ప్రారంభించేస్తున్నారు.

మాజీ ఎంఎల్ఎ బొల్లినేనికి సన్మానం

ప్రజాశక్తి-వరికుంటపాడు

బెంగళూరులో జరిగిన ఉదయ గిరి తాలూకా ఆత్మీయ సదస్సులో వరికుంటపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన యువకులు తెలుగు యువత అధ్యక్షులు ముజే లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావును మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌లు చంద్ర మధుసూదన్ రావు, మన్నేటి వెంకటరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో కాలే రామ్, కాలే లక్ష్మణ్, జాజం హజరత్ బాబు, తరిటే శివ, పాముల నాగరాజ్, ఒంటెరు రవి, ఒంటెరు వెంకటస్వామి పాల్గొన్నారు.

రైతు, ప్రజాసమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

స్థానిక రైతుల, ప్రజా సమస్యలను ప్రభుత్వం, అధికారులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి షేక్.ఫర్దిన్‌భాషా డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలం స్థానిక రైతు ప్రజాసమస్యల పరిష్కారానికి సిపిఎం అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుత్తలూరు నుండి సీతారాంపురం వరకు నూతనంగా నిర్మిస్తున్న హైవే నిర్మాణంలో భూములు ఇళ్ల స్థలాలు కోల్పోయిన వారిని వెంటనే సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలించి న్యాయం చేయాలన్నారు. అలాగే తక్షణమే పట్టణంలోని రంగనాయకుల దేవస్థానం నుండి ఆర్‌టిసి డిపో వరకు సైడ్ కాలవను నిర్మించాలన్నారు. ఎందరో శివాలయానికి దర్గాకు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వెళ్లే వృద్ధులు వాకర్లకు రోడ్డుపైన మురికి నీరు ఇబ్బంది కలిగిస్తుందని తక్షణమే సైడ్ కాలువలు నిర్మించి రోడ్లపై ప్రవహిస్తున్న మురుగునీరుని నిర్మూలన సైడ్ కాలువ నిర్మించాలన్నారు. ప్రధానంగా సిపిఎం పుచ్చలపల్లి సుందరయ్య భవనం ప్రాంతంలో చెత్త నిల్వను తొలగించి చెత్తకుండీని ఏర్పాటు

మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి ఫర్దిన్‌బాషా

చేయాలన్నారు. అలాగే వీధుల్లో చెత్త నిలవలు ఉండే ప్రాంతంలో కూడా చెత్తకుండీలు ఏర్పాటు చేసి స్థానిక ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. ఆనకట్ట ట్యాంక్‌బండ్‌పై వాకర్స్‌కు విశ్రాంతి ఉద్యోగులకు సాయంత్రం సమయంలో విషసర్పాలతో ఇబ్బందికరంగా రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించాలన్నారు. నెల్లూరు రోడ్డులోని సిపిఎం కాలనీలు, బిసి కాలనీ అనే ప్రాంత ప్రజలకు ప్రయాణం చేసేందుకు బస్‌షెల్టర్‌ను నిర్మించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గడ్డం నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు పందిళ్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

తాటికొండ రామ్మూర్తి జయంతి

ప్రజాశక్తి-కావలి

కొండాపురం మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ కన్వీనర్, భీమవరప్పాడు మాజీ పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు, నెల్లూరు జిల్లా టెలికాం సలహా సభ్యుడు, సాయిపేట మాజీ సర్పంచ్ తాటికొండ రామమూర్తి జయంతి సందర్భంగా ఆదివారం విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కొండాపురంలోని కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినిలకు తాటికొండ రామమూర్తి జయంతి సందర్భంగా వారి కుమారుడు లైఫ్‌లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ నవీన్ పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. పరీక్షలకు అవసరమైన అట్టలు, పెన్నులు, పెన్సిలు, మెండర్స్, రబ్బర్ల, హాల్‌టికెట్ కవర్లు, స్కేళ్లు అందజేశారు. ఈ సందర్భంగా తాటికొండ నవీన్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి నిబద్ధతతో చదువుకోవాలని, మంచి నడవడిక ఉండి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని తెలిపారు. మనలోని చెడు అనే

విద్యాసామగ్రిని అందజేస్తున్న సంస్థ సభ్యులు

శత్రువును పారద్రోలాలని, అప్పుడే జీవితంలో ఉన్నత లక్ష్యాలకు చేరుకోగలమన్నారు. కొండాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నజీరుద్దీన్ మట్లాడుతూ విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదిగేందుకు పలు సూచనలు చేశారు. కష్టించి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని, విద్యార్థులు ఎటువంటి భయాందోళనకూ గురికాకుండా ఉండాలన్నారు. విద్యార్థులు మంచి మార్కులు సాధిస్తే చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు వస్తుందన్నారు. కార్యక్రమానికి గ్రామీణవైద్యులు రూపినేని కృష్ణమోహన్, లైఫ్‌లైన్ ఫౌండేషన్ సభ్యులు మాదినేని ప్రవీణ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులతో డిఇ సమావేశం

ప్రజాశక్తి-సంగం

స్థానిక ఇరిగేషన్ గెస్ట్‌హౌస్‌లో కావలి కాలువ డిఇ వెంకట రమణయ్య కావలి కాలువ రైతులతో సమావేశం నిర్వహించారు. కావాలి కాలువ ఆయకట్టు రైతులకు సాగునీరు పంపకం విషయంపై అవగాహన కల్పించారు. సోమశిల నుండి నీటి విడుదల తగ్గుతుండటంతో రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. కావలి కాలువ కింద మోటార్ల ద్వారా పండించుకునే ఏడు గ్రామాల రైతులు వారంలో నాలుగు రోజులు మాత్రమే అధికారికంగా నీటిని వాడుకోవాలని సూచించారు. రైతులు అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీహరి, వైసిపి నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎఇ రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

జనసేన కార్యాలయంలో సందర్శన

ప్రజాశక్తి-కావలి

జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కూసంపూడి శ్రీనివాస్ జనసేన పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు త్వరలో ప్రారంభం కాబోతున్న కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఆఫీస్ సందర్శించారు. ఈ సందర్భంగా వారిని స్థానిక జనసేన పార్టీ నాయకులు సాదరంగా ఆహ్వానించి, శాలువాతో సత్కరించారు. కూసంపూడి శ్రీనివాస్ కొణిదల నాగబాబుకు, జయప్రకాష్ నారాయణకి కూడా అత్యంత ఆప్తులు, లోకసత్తా పార్టీలో కీలక పాత్ర పోషించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూకట్‌పల్లి నియోజక వర్గంలో ఎంఎల్ఎగా కూడా పోటీ చేసిన వ్యక్తిగా ఉన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కావలి పార్టీ ఆఫీస్ అన్ని విధాలా ఎంతో బాగుందని, త్వరలో జరగబోయే వారాహి యాత్రలో పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కూడా ఈ పార్టీ ఆఫీస్‌ను సందర్శించే అవకాశం ఉందని తెలిపారు. పార్టీ కార్యాలయ ప్రారంభాన్ని ఘనంగా నిర్వహించుకుందామన్నారు. కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ తనకు అత్యంత ఆప్తులు అని, మీరు అందరూ కళ్యాణ్ బాబు నియమించిన ఇన్‌ఛార్జి, సమన్వయకర్త సుధాకర్‌కు నాయకుల అండదండలను అందిస్తూ, రాబోయే రోజుల్లో కాబోయే సిఎంగా పవన్ కళ్యాణ్‌ను చేసుకుందామన్నారు. అతిత్వరలో నియోజకవర్గం వారికి కళ్యాణ్ మంగళగిరి పార్టీ ఆఫీస్‌లో కలుస్తారని జనసేన – టిడిపి గెలుపు కోసం కష్టపడి పని చేయాలని

సన్మానిస్తున్న కూసంపూడి శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న నాయకులు

పిలుపునిచ్చారు. కావలి నియోజకవర్గానికి పార్టీ తరుపున సుధాకర్‌కి మీకు ఎప్పుడు అండదండలు ఉంటాయని తెలిపారు. తనను, తనతో పాటు వచ్చిన వారిని ఆదరించిన ప్రతీ ఒక్కరికీ ముఖ్యంగా సుధీర్, రుషికేశ్, శ్రీనాథ్, కృష్ణయ్య తదితర నాయకులకు ధన్యవాలు తెలియజేశారు. కార్యక్రమంలో కావలి నియోజకవర్గ అధికార ప్రతినిధి మన్నేపల్లి రిషికేష్, రాయలసీమ జోన్–1 కమిటీ సభ్యులు ఆలా శ్రీనాథ్, కావలి నియోజకవర్గ కోఆర్డినేటర్ తిరుమల శెట్టి సుధీర్, బెల్లంకొండ మస్తాన్, ఆగస్టీన్, గుంటపల్లి కిష్టయ్య, మంద శీను, పాణి, మనోజ్, నవీన్, మంగళగిరి శీను, తదితరులు పాల్గొన్నారు.

కావలి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందు

I.A.No. 166 / 2022
O.S.No. 31 / 2018

తాడిగట్ల సుందర రామిరెడ్డి – పిటిషనర్ / వాది
Vs
ఊదా మాల్యాద్రి (Died)
– రెస్పాండెంట్ / ప్రతివాదులు

To,
2. **ఊదా రాజమ్మ, భర్త మాల్యాద్రి**
3. **ఊదా హరిక్రిష్ణ, తండ్రి మాల్యాద్రి**
4. **ఉప్పాల అనిత, భర్త శివయ్య,**
2 to 4 R/o ఖాదరపాలెం గ్రామం, కలిగిరి మండలం, నెల్లూరు జిల్లా. అను వారికి

ఈ దావాలో 1వ ప్రతివాది అయిన **ఊదా మాల్యాద్రి** అను వారు వాదినకు ప్రోనోటు తాలూకు పైకము బాకీ ఉండి చనిపోయినారు గాన వారి వారసులు అయిన మీకు తన బాకీ రాబట్టుకొనుటకు వారసుల పిటిషన్ దాఖలు చేసివున్నందున నోటీసు నిమిత్తం **వాయిదా తే07-02-2024** దినకు వేయబడివున్నది. కావున ఆదినమున పై కోర్టు నందు హాజరై మీకుగల అభ్యంతరము తెలుపుకొనవలెను. లేని పక్షంలో మీ పరోక్షమందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

వాయిదా తేది: 07-02-2024

ఇట్లు
పువ్వాడ ప్రసాద్
వాదితరపు అడ్వకేటు, కావలి.
సెల్: **9440334204**

మహారాజశ్రీకందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

FDP No. 452 / 2020
O.S..No. 20 / 2009

వింజం వెంకట శేషమ్మ, & మరియొకరు
– పిటిషనర్లు / D2 & D3
వర్సెస్
1. **దారపనేని శ్యామల,** వగైరా
– రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు,
R9.తిరువీధి రామకృష్ణ, S/o **కేశవయ్య,**
నివాసం కాకుమానివారి తోట, గుంటూరు టౌన్, గుంటూరు డిస్ట్రిక్ట్.

పై నెంబర్ పిటీషన్ లో మీరు ప్రతివాది గా వున్నారు. మీరు పై కోర్టు నుండి అనేకసార్లు పిటిషనరు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీకోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయమని ఉత్తర్వులు వేసి, పై నెంబర్ పిటీషన్‌ను **తేది: 06-02-2024** కి వాయిదా వేసివున్నారు. కావున ఆ దినము **ఉదయం గం.10-30 ని.లకు** పై కోర్ట్ వారి ఎదుట మీరు స్వయంగాగాని లేక మీ వకీలు ద్వారాగాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల శ్రీకోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

(కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 06-02-2024

ఇట్లు
Ch.హరికృష్ణ,
న్యాయవాది, కందుకూరు

నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకోవాలి : జనసేన

నెల్లూరు అర్బన్ :రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు రూరల్లో టిడిపి - జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకోవాలని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిసెట్టి సుజయ్ బాబు కోరారు. ఆదివారం నెల్లూరు రూరల్లోని కొత్తూరు శ్రామిక నగర్‌లో జనసేన నగర ప్రధాన కార్యదర్శి , డివిజన్ ఇంచార్జ్ కరీం ఆధ్వర్యంలో జనసేన డివిజన్ నేతలు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పలు ప్రజా సమస్యలపై చర్చించారు.జనసేన జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, రూరల్ నేతలు అజీజ్ , షానవాజ్, ఉదయ్, భీమయ్య ఉన్నార.

ప్రజలకు సేవ చేస్తాం..

ప్రజలకు సేవ చేయడానికే కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ జనసేనలోకి వచ్చారని ఆ పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర , జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కిషోర్ గునుకుల పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరులో జానీ మాస్టర్‌ను జనసై నికులకు పరిచయం చేస్తూ సభ ఏర్పాటు చేశారు. వేములపాటి అజయ్ , కిషోర్ గునుకుల మాట్లాడారు. మ్మడి అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు.

నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 24వ డివిజన్ జనసేన ఇన్‌ఛార్జి నాగూర్ బాబును జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి ఆదేశాల మేరకు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు నియమించారు. నెల్లూరు నగరంలోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన - టిడిపి కూటమి విజ యం తథ్యమన్నారు. జనసేన జిల్లా నేతలు అలియా, కరీం, అజయ్ , అలేఖ్ , జీవన్ , సుల్తాన్ భాషా, వెంకట్ రమణ ఉన్నారు.

దోమల నివారణకు చర్యలు శూన్యం

ప్రజాశక్తి- తోటపల్లిగూడూరు : దోమలు విజృంభిస్తుండటంతో మండల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురౌతున్నారు. దోమల నివారణకు ప్రభుత్వం ఎటు వంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూమి మీద అతి ప్ర మాదకర మైన ఏవని ఎవరిని అడిగినా వచ్చే స మాధానం పులి, సిం హం, ఏనుగు, మొసలి ఇ లా రక రకరకాల జీవుల పేర్లు చెబుతుంటారు. కానీ చాలా మం దికి తెలియని విషయం ఏమి టంటే వాటన్నిటికంటే అత్యం త అతి ప్రమాదకరమైన జీవి దోమ అనేది. ఎందుకంటే సా ధారణ జ్వరం నుంచి మత్యు జ్వరం దాకా సోకే రో గాలన్నిం టికి దోమలే కారణం అనేది జ గమెరి గిన సత్యం. దోమల బె డద ఎక్కువైంది. ప్రజలు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఇళ్లల్లోకి వస్తున్న దోమలతో తమ ఆరో గ్యాలు ఎక్కడ దెబ్బతీస్తా యో నని ప్రజలు బెంబే లెత్తుతున్నారు. విస్తరి స్తున్న దోమల కార ణంగా డెంగ్యూ, చికున్‌గున్యా, డెంగ్యూ తదితర జ్వరాల వి జంభించే అవకాశముందని వై ద్యవర్గాలు ఆందోళన వ్యక్తం చే స్తున్నాయి. ఏడీఎస్, క్యూలెక్స్ వంటి దోమల ఉత్పత్తి పెరు గుదలే జ్వరాలకు కారణమని వై ద్య నిపుణులు అభిప్రా యప డుతున్నారు. వా తావరణంలో చోటు చేసుకొన్న మార్పులు కా ర ణంగా దోమల ఉత్పత్తి ఎక్కు వగా ఉందని తె లుస్తోంది. అ యితే టెక్నాలజీ ఎంత అభివ ద్ధి చెందినా ఈ దోమలను ని వారించడంలో విఫ లం అవు తుండడం గమనార్హం. ప్రస్తు తం దోమ లను నివారించడాని కి చాలా పరికరాలు అందు బా టులో ఉన్నాయి. వాటిలో ఏదీ పూర్తి స్థాయి లో పనిచేయక పోవడం దురదష్టకర విష యం. ఆందోళనకరమైన అంశం ఏమి టంటే దో మల సైజు ఈగ సైజులో వుండడం. సంబంధిత శా ఖల అధికారులు విస్తరిస్తున్న దోమల నివా రణకు అవసరమై న చర్యలు తీసుకొని తమ ఆరోగ్యాలను కాపాడాలని మండ ల ప్రజలు కోరుతున్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : సోమిరెడ్డి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వైసిపి ప్రభుత్వ అసమర్థ పాలనలో గాడి తప్పిన రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని మాచర్ల వారిపాలెంలో "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం జరిగింది. టిడిపి అధ్యక్షులు సన్నా రెడ్డి సురేష్ రెడ్డి అధ్యక్షతన జ రిగిన ఈ

మాట్లాడుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

కార్యక్రమంలో చంద్ర మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగ్నారు. ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో ఎంతో అనుభవం ఉన్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. టిడిపి రాష్ట్ర కా ర్య దర్శి బొమ్మి సురేంద్ర, కొణ తం రఘుబాబు, ఇం గిలేల వెం కట చైతన్య కుమార్, ఊటు కూరు అ వినాష్, మన్నెం జితేంద్ర, ముత్యాలు శ్రీనివా సులు ఉన్నారు.

'శ్రీ శివ సాయి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు :జిల్లా ప్రయివేటు విద్యాసంస్థల యాజ మా న్యాల ఆధ్వర్యంలో ఈనెల 3న 10వ తరగతి జిల్లా స్థాయి ప్రతిభ పరీక్షల్లో కందుకూరుకు చెందిన శ్రీ శివసాయి ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. జిల్లా వ్యాప్తంగా 470 మంది విద్యార్థులు హాజరై ఈ పరీక్షల్లో శ్రీ శివ సాయి ఉన్నత పాఠశాలకు చెందిన కొనిదేన ధనుష్ 10వ స్థానం, గుళ్లా ఆర్తి 11వ స్థానం, నల్లమల్లి వెంకట ఆర్యేంద్ర 13 వ స్థానంలో నిలిచారు. ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులను, ఉపాధ్యా యులను శివ సాయి ఉన్నత పాఠశాల కరస్పాం డెంట్ ఓరుగంటి శివరా మయ్య అభి నందించారు. శివరామయ్య మాట్లా డుతూ గడిచిన సంవత్సరాల్లో కూడా శ్రీ శివసాయి విద్యాసంస్థల విద్యార్థులు అనేక ప్రతిభ పరీక్షల్లో తమ ప్రతిభను చాటు కున్నారన్నారు. విద్యార్థుల సర్వతో ముఖాభివద్ధికి శ్రీ శివసాయి పాఠశాల కషి చేస్తుందన్నారు.

కొనిదన ధనుష్

గుళ్లా ఆర్తి

వెంకట ఆర్యేంద్ర

'బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా.. యువత భవిష్యత్ బాగుపడాలన్నా... అందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని నగర నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరంలోని 48,6 వ డివిజన్లలోని పొర్లుకట్ట, ఉడ్ హౌస్ సంఘం తదితర ప్రాంతాల్లో ఆదివారం ఆయన పర్యటించారు. ముందుగా నారాయణకి తెలుగు తమ్ముళ్లు, ప్రజలు అడుగడుగునా పూల వర్షం కురి పిస్తూ బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయణ విలేకరులతో మాట్లాడుతూ.. ఎక్కడకెళ్లినా ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా...రాష్ట్రంలో అభివద్ధి జరగలేదని అభివద్ధి లేకపోతే మా పిల్లల భవిష్యత్ ఏంటని ప్రజలే అడుగుతున్నారన్నారు. చరిత్రని పరిశీలిస్తే...వేల సంవత్సరాలు

వార్డుల్లో పర్యటిస్తున్న మాజీ మంత్రి నారాయణ

రాజులు పరిపాలించారని.. అప్పట్లో వాళ్ల టాక్స్ లు కలెక్ట్ చేయడం వాటితో... ఆలయాలు, కోటలు కట్టుకున్నారన్నారు. డెవలప్ మెంట్ లేకపోవడంతో ప్రజలు, పేదవాడు పేదవాడుగానే అలాగే ఉండిపోయారన్నారు. అదే విధంగా అణగారిన వర్గాల వారైతే మళ్లీ దిగువ స్థాయికి వెళ్లిపోయారన్నారు. వీటన్నింటికి ఒకటే కారణం పరిశ్రమలు లేకపోవడమేనని తెలిపారు. యువతకి ఉద్యోగాలు రావాలన్నా...వారి భవిష్యత్ బాగుండాలన్నా...రాష్ట్రంలో పరిశ్రమలు వస్తేనే సాధ్యం అవుతుందని ఆర్థిక వేత్తలు చెబుతూనే ఉంటారని తెలిపారు. అదే విధంగా వ్యాపారస్తులు ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకొని...బాగా సంపాదించుకుంటేనే ప్రభుత్వానికి ఖజానా నిండుతుందని చెప్పారు. అప్పుడే ప్రజలకి సంక్షేమం, రాష్ట్రాభివద్ధి చేసుకోవచ్చునన్నారు. 2024లో టీడీపీ అత్యధిక మెజారిటీతో అధికారం చేపట్టడం ఖాయమన్నారు. నేను అధికారంలోకి రాగానే... నెల్లూరులో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేయడం తోపాటు...ప్రజలకి సుపరిపాలన అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. శో నియోజవర్గ పరిశీలకులు షేక్ కరిముల్ల, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజనాయుడు, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, 48వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జి పిట్టి సత్య నాగేశ్వరరావు.. అధ్యక్షుడు వేలూరు పెంచాల బాబు, ఇంచార్జి వేలూరు కీర్తి,యూనిట్ ఇంచార్జి పఠాన్ నూరు ఖాన్, బూత్ కన్వీనర్ హుసేన్ బాషా, శమినా.. 6వ డివిజన్ అధ్యక్షుడు కొండ ప్రవీణ్, ఇంచార్జి అన్నపూర్ణ, జనింట్ సెక్రటరీ సాయి కుమార్, యూనిట్ ఇంచార్జి రామకష్ణ, నరహరి, బూత్ కన్వీనర్ రవి, రాజ్యలక్ష్మి, కెమ దుర్గ, కవిత పాల్గొన్నారు.

ఉలవపాడులో దొంగల హల్‌చల్

ప్రజాశక్తి -ఉలవపాడు :ఉలవపాడులో ఆదివారం అర్ధరాత్రి దొంగలు ఎంపిడిఒ కార్యాలయం పక్కనున్న షిరిడి సాయిబాబా మందిరంలో ముఖద్వారం తాళం పగలగొట్టి లోపల ఉన్న హుండీలను దొంగలించారు. ఆలయ పూజారి ఇచ్చిన వివరాల మేరకు తెల్లవారు జామున లేచిన పూజారి చూడగా తలుపు తాళం పగిలి ఉండటం కనపడగా వెంటనే మందిరం కమిటీ వాళ్లకు సమాచారం అందించారు. కమిటీ నిర్వాహకులు పరిశీలించగా మందిరంలోని పెద్ద హుండీ పక్కనే ఉన్న జామాయిల్ తోటలో పగలగొట్టి అందులో ఉన్న బాబా వారి కానుకలను తీసుకెళ్లారు. రెండు హుండీలలో సుమారు రూ 5000 నుండి 10000లు లోపల ఉంటాయని తెలిపారు. కమిటీ నిర్వాహకులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. సాయిరాం భారత్ గ్యాస్ కార్యాలయం తలుపులు బీరువాలు పగలకొట్టి బీభత్సం చేశారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 23వ డివిజన్ కు చెందిన జనగణమన సంగం నుండి తాడిపర్తి బద్రి, తాటిపర్తి నరేంద్ర వారి మిత్రులు, పాతవేదాయపాలెం నుండి కత్తి హరి, కత్తి శివ, బ్రహ్మదేవి, సుధీర్ మరియు వారి మిత్రబందం, సుందరయ్య కాలనీ ఏ, బి, బ్లాక్ నుంచి రామకృష్ణ, సంపూర్ణమ్మ వారి మిత్రులు ఆదివారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వారికీ పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర ఎస్.సి. సెల్ అధికార ప్రతినిధి మాతంగి కష్ణ, టీడీపీ నాయకులు మేకల మధు, సికారీ భాస్కర్, చిన్న మల్లికార్జున, బాపూజీ, కష్ణ, వెంకటేశ్వర్లు, మాలకొండయ్య, పాల వెంకట రమణయ్య, మోదేపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ :పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు కుమార్తె భవ్యశ్రీ జన్మదినం సందర్భంగా ఆదివారం నెల్లూరు లోని చింతారెడ్డి పాలెం నారాయణ క్యాంపు ఆఫీస్‌లో మాజీ మంత్రి నారాయణ నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆ చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు మాట్లాడారు. అసోసియేషన్ సభ్యులు టి.వెంకటేశ్వర్లు, భరత్ కుమార్ రాజు, అవదానం జయ వెంకటేష్, ఉషారాణి, భారతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంధ మహోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని నందవరంలో వెలసిన శ్రీ హజరత్ సయ్యద్ నజర్-ఎ-ఆలం షాహిద్ స్వామి వారి 233వ గంధ మహోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా ముగిశాయి. ఆదివారం తెల్లవారుజామున గంధాన్ని గురువర్యులు సయ్యద్ అజీజుల్లా షా, ఒకటవ కుమారులు సయ్యద్ కరీముల్లా వారి గృహము నుండి ఫకీరు మేళతాల నడుమ గ్రామ పుర వీధులలో ఊరేగించి తిరిగిదర్గా వద్దకు చేరుకొని, స్వామి వారి సమాధిపై గలేపూలు, పూల దుప్పట్లు సుగంధ ద్రవ్యాలు స్వామి వారికి సమర్పించి, దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, గంధ ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. అనంతరం వచ్చిన భక్తులకు శనివారం రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.